# పరిష్కారం

మూలికాభూషణ్

"ధైర్యానికి నిజంగా పిరికితనమే అర్థం. కాదంటే దానిని మూర్ఖత్వం అనాలని సిద్ధాంతీకరించాడు మా నరసింహం.

"ఆ సిద్ధాంతంతో మనుష్యుల్ని చంపకు. దీని వెనుక అర్థం ఉంటుంది. సంగతి ఏమిటో చెప్పు, సరియైన విధంగా మేమే దానిని అర్థం చేసుకుంటాం" అని నలుగురము ముక్తకంఠంతో ప్రార్థించాము.

నరసింహం హృదయం కరిగింది.

అతను చెప్పినది ఇది:

'సెలవు రోజులకు మా తాతగారి ఊరికి వెళ్ళాను. ఊళ్ళో పరిస్థితి ఏమీ బాగుండలేదు.

తాతగారి ఊరికి దగ్గర ఒక చెరువు ఉంది. ఆ చెరువులో నీరు పట్టడం గురించి రాజులకు రెడ్లకు తగాయిదా ఏర్పడింది. కొట్లాటలు సాగుతున్నాయి. ఉద్రిక్తమైన వాతావరణం నెలకొన్నది. ఈ కొట్లాటలకు ఊళ్ళో ఉన్న అధికారులు అంతా భయపడి ఉన్నారు. రాత్రులు ఏమిటి పగళ్ళు కూడా కదిలి అడుగు పెట్టడానికి భయపడుతున్నారు పెద్ద పెద్దవాళ్ళు. ఇక పిల్లవాళ్ళమాట చెప్పనక్కరలేదు.

నేను సరదాగా ఊళ్ళో షికారులకు బయలుదేరబోతే అమ్మమ్మ నన్ను కదలనిచ్చింది కాదు. "బతికి ఉంటే బలుసాకు అయినా తినవచ్చు నిష్కారణంగా ప్రమాదానికి ముప్పు తెచ్చుకోకు ఇలువిడిచి కదిలావంటే నన్ను చంపుకు తిన్నట్టే నా తండ్రీ, ఇంట్లో కూర్చుని చదువుకో నాయనా" అని బతిమాలుకొంది. అమ్మమ్మను ఏడిపించడం ఇష్టంలేక కారాగారవాసం ప్రారంభించాను. అది కారాగారవాసం కన్నా నికృష్టం అనుకోండి. పైగా నా వీరత్వం గురించి అమ్మమ్మకు నమ్మకం అణుమాత్రమైనా లేకపోవటంతో అభిమానమూ దెబ్బ తిన్నది. ఇది నా సంగతి కాదు కనుక అంతటితో నా గోడు సరిపెట్టుకుంటాను.

"ఆ గ్రామం మీద క్షత్రియులకు ఆధిపత్యం. క్షత్రియులుంటే అది ఎక్కడైనా ఉండనివ్వండి ఆధిపత్యం" మాత్రం తామే వహించాలంటారు.

"మా తాతగారి ఊరిలో ఉన్నవి రెండు క్షత్రియకుటుంబాలు. ఆ రెండు కుటుంబాలవారూ మోతుబరులే.

"ఇంకేమి కక్షలకు కార్పణ్యాలకు, తగాయిదాలకు కొట్లాటలకు





పెరీరా వారి

**షిమార్**

**కుటుంబానికంతా ఉపయోగపడు**
**దగ్గు నివారిణి**
**అన్ని షాపులలోనూ దొరకును**

వ్యాపార వివరములకు వ్రాయండి
ఎల్ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

**Mrs. A. V. N. COLLEGE,**
**Visakhapatnam.**

శ్రీమతి ఎ.వి.యన్. కళాశాల శతవార్షికోత్సవములు 1960 డిసెంబరులో జరుపుటకు శతవార్షికోత్సవ సంఘము తీర్మానించినది. ఈ యుత్సవముల సంపూర్ణ విజయము కళాశాల పూర్వ విద్యార్థులపై నాధారపడియున్నది. కావున పూర్వ విద్యార్థులందరును తాము (College & High School) చదివిన సంవత్సరములను, ప్రస్తుత వివరములను చిరునామాతో సహా కళాశాల ప్రిన్సిపాలు గారికి సత్వరలో పంపగోరుచున్నాము. ఉత్సవముల వివరములు మీ చిరునామాలకు పంపబడును.

పొంగ్రంగి నరసింగరావు, B.A., B.L.

విశాఖపట్టణం, 11-4-1960. | గౌరవ కార్యదర్శి. శతవార్షికోత్సవసంఘం

పారు చదవదగ్గవి

**జీవితరహస్యాలు:** ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు తెలుసుకోవలసిన అనేక రహస్యాలున్నాయి. వెల రు. 3-50.

**యువతి:** యువతులను గురించి మీ రెప్పుడూ విని ఎరుగని అనేక విషయాలు తెలియజేయగలదు. వెల రు. 3 50

**సంతానం:** దాంపత్య జీవితాన్ని గడుపుతూ కూడా సంతాన నిరోధానికి 50 నవీనమార్గాలు. వె. రు. 3-50.

వీటి రచన ఎ. ఎస్. మూర్తి, M. A.

పబ్లిషర్లు ముందుగా పంపనవసరంలేదు పోస్టు ఖర్చు లుచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, కంగ్రెసు ఆఫీసు వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

SWASTIK

# పరిష్కారం

కావలసిన సరంజామా అంతా ఉన్నదన్న మాట.

"పాపం క్షత్రియులు ఎవరికీ శత్రువులు కారు. కేవలం తమకు తామే శత్రువులు. మొదటినుంచి అలాగే కదా! ఇద్దరు ఉంటే ఎవరు గొప్పవారో తేల్చుకోవాలి. లేకపోతే పౌరుషం ఎలా నిలబడుతుంది

"ఎక్కడైనా అయినా సరే ఎంతమంది క్షత్రియులు ఉంటే అన్ని పార్టీలు. మా తాతగారి ఊళ్ళోనూ అంతే

"చేపలువలే తగాయిదాలో న్యాయం ఎవరిది అన్న మీమాంసతో మనకు నిమిత్తం లేదు. మా తాతగారి ఊళ్ళోనూ అప్పుడు ఎవరికీ నిమిత్తం లేదు. ఎవరిపార్టీ అన్నది ఒక్కటే ప్రశ్న. తెలగలు ఉభయపక్షాల వారికీ శత్రువులే. అందుచేత వారికి స్థానం లేదు.

"స్థూలంగా వివరిస్తాను. తాతగారి ఊళ్ళో ఒకటి సుబ్బరాజుగారి పార్టీ రెండవది లక్ష్మీపతిరాజుగారి పక్షం

"సుబ్బరాజుగారు లక్ష్మీపతిరాజుగారు కూడా ధర్మబుద్ధికలవారు. యోగ్యులు. స్నేహపాత్రులు. గౌరవనీయులు. అన్ని సుగుణాలూ ఉన్నవి. ఎప్పుడైనా ఏదైనా ఒంటిపేరు గల పొడకట్టుగు వారికి. పేరు నిలబెట్టాలు మొండిపట్టేవారు. వారిలో ఎక్కడో అణిగి మణిగివున్న రాజసత్వం అంతా విజృంభిస్తుంది.

"ఆ జలవంతుల కొట్లాటలతో కక్షలతో గ్రామంలో వాతావరణం కలుషితమై పోయింది.

"ఇది ఇలావుండగా పొలకంలో ఈకలా నరసింహమూర్తి రంగంలోకి వచ్చాడు. నరసింహమూర్తి సుక్షత్రియులబిడ్డ. పూర్తి పేరు వీరన్నరసింహమూర్తిరాజు. మనిషిని చూస్తే ఎవరూ అతనిని క్షత్రియుడని అనుకోలేరు. నృసింహస్వామి అవతారమని అసలు భ్రమించరు.

"నరసింహమూర్తి సన్నగా పీలాగ ఉంటాడు. గట్టిగా గాలివిస్తే పడిపోతాడేమో అనిపిస్తుంది. పరమశాంతుడు. ఒకరి జోలికి పోయేరకం కాదు. ఒకరితో అధికంగా మాట్లాడకూడా ఎరగడు.

"నరసింహమూర్తిది ఆ ఊరు కాదు. ఆ ఊళ్ళో రాజులు ఎవరితోనూ బాంధవ్యమూ లేదు.

"తాతగారి ఊళ్ళో ప్రతి శనివారం పశువుల సంత జరుగుతుంది. ఎన్నికైన పశువులు వస్తూ ఉంటవి.

"ఎడ్ల జత కొనడానికి వచ్చాడు నరసింహమూర్తిరాజు.

"వచ్చేటప్పుడు క్షత్రియకుల సాంప్రదాయం ప్రకారం ఒక కైవాడిని వెంటబెట్టుకొని మరీ వచ్చాడు నరసింహమూర్తి. క్షత్రియులకు తోడు చక్కంకదా! కైవాడిగా వచ్చినవాడు లక్ష్మణుడు

"తాతగారి ఇల్లు సంతకు దగ్గర. ప్రతి శనివారం జరుగుతుంది తాతగారి ఇంట్లో తాత్కాలిక నివాసం ఏర్పరచుకొంటూ ఉంటారు. ధర్మప్రవృత్తింగా ప్రసిద్ధి చెందినది తాతగారి పూర్వీకులు.

"లక్ష్మణ ద్వితీయుడైన నరసింహమూర్తి కూడా తాతగారి ఇంట్లోనే చేతి సంచి ఉంచి సంతకు వెళ్ళాడు.

"ఆ సాయంకాలం సంత అయిపోయింది. ముక్కొంపెట్టుకొన్న అందరు వచ్చి మూటా ముల్లె సంకబెట్టుకొని వెళ్ళిపోయారు లక్ష్మణ ద్వితీయుడైన నరసింహమూర్తి మాత్రం రాలేదు. ఆ రాత్రికి ఊళ్ళో ఉండి పోతానని చెప్పిపోలేదు. అయినా అతిథి మర్యాదకు ఎక్కడ లోటు వస్తుందోనని రాత్రి భోజన కార్యక్రమం తప్పకుండా జాయిదా చేశాడు తాతయ్య. వీధి అరుగుమీద కదిలి పెట్టుకొని కూర్చున్నాము. మాతో ఉన్నాము - ఊరివారి కొట్లాటలో ఆ పరాయి రాచబిడ్డ చిక్కుకొన్నాడేమోనని.

"ఎనిమిదిగంటలవేళ లక్ష్మణుడు ఎక్కడినుంచో రొప్పుకుంటూ పరుగున వచ్చి వీధిల దగ్గర పడిపోయాడు. 'మా రాజుగారిని దివాణం దగ్గర ఎవరో కొట్టి చంపుతున్నారండోయ్. ఎవరైనా మగాళ్ళను పంపి రక్షించాలని గోలపెట్టాడు.

"ఇంటికప్పు మాటేమో కూడా లేదు. అయితే ప్రక్కల వగ్గరలో కొంపలు లేవు. తాతగారి ఇల్లు కొబ్బరితోట అనుకొని ఉంది. ఆ పేట చేయడానికి వీలులేదు. వృద్ధుడు అయినా తాతయ్య బయలుదేరాడు. చిన్నప్పుడే నేను కూడా తోటి రాచబిడ్డలతో కలిసి కాణా త్రిప్పుతున్నాను. కర్రదండ పట్టుకొని తాతయ్యను అనుసరించాను. లక్ష్మణుడు మాత్రం ఇల్లు విడిచి రావడానికి అంగీకరించలేదు. భయంతో ఒకచోట ఒదిగిపోతున్నాడు.

"కావాలయుంచుటూ ఇదికోమ ఆ తరం వైపు ప్రహరీగోడదగ్గర చిన్నయుద్ధం జరుగుతున్నది. పున్నమి వెన్నెలవల్ల స్పష్టంగా కనుపిస్తున్నది.

'నరసింహమూర్తి రాజు గోడ ఆనుకొని నిలబడి కర్ర తిప్పుతూ ఆత్మరక్ష చేసుకొంటున్నాడు. నలుగురు మునగాడులు అతనితో కర్రతో పోరాడుతున్నారు. ఒకని చేతిలో కత్తికూడా కనుపించినది.

"నేను ఆ వేళపడి ముందుకు ఉరకబోయానని చెప్పలేను. కాని ఒంటరిగా ధైర్యంగా నలుగురిని నిర్మానుష్యమైన ప్రదేశంలో ఎదుర్కొన్న ఆ యువకుడికి తోడ్పడాలని మాత్రం అనిపించింది - ఏమైనా సరే అని.

"నాకు అర్థంకానిది మా తాతయ్య అర్థంచేసుకొన్నాడు. ఆ ఒంటరివాడిదే యుద్ధంలో పైచేయి అని ఎలా అర్థంచేసుకొన్నాడో నాకు ఈనాటికీ బోధపడదు. ముందుకు వెళ్ళవద్దని సంజ్ఞచేసి నన్ను వారించాడు.

"పదినిమిషాల్లో పోరాటం సమాప్తమైనది. నలుగురూ ముక్కలులా తలలు బ్రద్దలై క్రిందపడ్డారు. నరసింహమూర్తిని విజయం వరించినది.

"ఆ తరువాత నరసింహమూర్తి స్వయంగా చెప్పినదానినిబట్టి మేము తెలుసుకొన్నది ఇది: సంతకువచ్చిన జతల్లో చాలా మట్టుకు నరసింహమూర్తికి నచ్చలేదు. నచ్చినవాటికి బేరం కుదరలేదు.

"సాయంత్రం అయింది. సంతఅయిపోయింది. దగ్గరలో దేవాలయం కనపిస్తే దేవుని దర్శనం చేసుకోవాలనుకొన్నాడు నరసింహమూర్తి. లక్ష్మణుని వెంటబెట్టుకొని అక్కడికి వెళ్ళాడు.

"గ్రామస్థులకు తగాయిదాలతో తీరికలేకుండా పోయిన కారణంచేత సాధారణంగా ఆలయంవద్ద మనుషులు ఉండరు. చీకటిపడటం తడవుగా పూజారులు తలుపులు మూసివేసి ఇళ్ళకు జారుకొంటారు.

"ఆలయం మూసిఉండటంగా చూచి నిరుత్సాహపడ్డాడు నరసింహమూర్తి. కోనేరులో స్నానంచేశాడు. విశ్రాంతి తీసుకొనడానికి ఒడ్డున కూర్చున్నాడు.

"నరసింహమూర్తి సంతలో తిరుగుతూ ఉండగా అతనివద్ద అధికంగా డబ్బు ఉన్న సంగతి పసిగట్టిన దండుగులు అతని వెన్నంటి ఉన్నారు. ఇది నరసింహమూర్తి కూడా పసిగట్టాడు. కాని సంతలో దౌర్జన్యానికి పూనుకొంటారని అనుమానించలేదు. సాయంకాలం అయ్యేసరికి ఈ సంగతి మరిచిపోయాడు.

"కోనేరుగట్టున ఉన్న నరసింహమూర్తిని, లక్ష్మణుని దుర్మార్గులు చుట్టుముట్టారు. వారి వాలకం చూచి భయపడ్డాడు లక్ష్మణుడు. మా అమ్మమ్మలాంటివాడు. నరసింహమూర్తి వీరత్వంమీద నమ్మకంలేదు. కనుక పలాయన మంత్రం పఠించాడు. ఆ సంఘటనలో లక్ష్మణుని పాత్ర అంతమాత్రమే.

"దుండగులు నాలుగువైపులా చుట్టుముట్టితే ప్రాణానికి ముప్పని గ్రహించాడు నరసింహమూర్తి. వెనుకభాగం రక్షించుకొనడానికి మొదట ప్రయత్నించాడు.

'నేర్పుగా ఆ నలుగురిని తప్పించుకొని ఆలయం గోడ చేరుకొని దానిని ఆనుకొన్నాడు. మొలలోనుంచి కైజారు తీశాడు. ఒకచేతితో కుండుగుడ్డ పట్టుకొన్నాడు. దుండగుల కర్రదెబ్బలు అడ్డుకొనడానికి డాలు అయింది ఆ కుండుగుడ్డ. కుడిచేత కైజారు. పోరాటం చాలాసేపే సాగింది. నిమిషంలో అయిపోవలసిన పని ఎంతసేపటికీ సాగకపోయేసరికి దుండగులు సాహసించారు. సమయంచూసి ఒడుపుగా ఒకని చేతికర్రపట్టి చేజిక్కించుకొన్నాడు నరసింహమూర్తి. అంతలో మేము అక్కడికి చేరాము.

"ఆ తరువాత ఒక్కొక్కరి తల బ్రద్దలుకొట్టి చిత్తు చేశాడు దుండగులను నరసింహమూర్తి.

"మా తాతయ్యతో అన్నాడుకదా— 'నేను చేయగలిగిన పనికి ఒకరి సహాయం ఎప్పుడూ కోరలేదు. ఎవరైనా తమంతట తాముగా జోక్యం చేసుకొంటే సహించనూ లేదు. మీ అబ్బాయిగారు (నేను అన్నమాట) ఎక్కడ కలుగజేసుకొంటారో అని అనుమానపడి త్వరగా ముగించాను. కోపమూ వచ్చింది నాకు. మన్నించండి'—అని.

"మా తాతయ్యను మెచ్చుకోకుండా ఉండలేకపోయాను.

"ఇలా కబుర్లు చెప్పుకొంటూ ఇంటికి చేరుకొన్నాము. రాత్రికి రాత్రి వెళ్ళిపోదామన్నాడు నరసింహమూర్తి. ససేమిరా కదలనన్నాడు లక్ష్మణుడు. అందుచేత ఇద్దరు ఆ రాత్రికి మా ఇంటిలో ఉండిపోయారు.

"ఇదంతా ముందు జరగబోయేదానికి నాంది ప్రస్తావనమాత్రమే అని మాకు ఎలా తెలుస్తుంది?

"తెల్లవారింది. నరసింహమూర్తి లక్ష్మణుడు స్నానం ముగించుకొని ప్రయాణమైనారు.

"లక్ష్మణుడు పెరట్లో అమ్మమ్మకు ధన్యవాదాలు చెబుతున్నాడు. నరసింహమూర్తి వీధిలో నిలబడివున్నాడు. తాతయ్యా, నేను అరుగుమీద ఉన్నాము. అంతలో పెద్దకోలాహలం వినిపించింది.

"ఇరవై ముప్పయిమంది జమాజెట్టీలాంటి మనుషులు కర్రలతో మా వీధిలో నేల ఈనినట్లు ప్రత్యక్షమై ఇల్లు చుట్టుముట్టారు.

"ఒక కోరమీసాలవాడు నిప్పులు చెరిగే కనుగ్రుడ్లవాడు—ఆ గుంపు నాయకుడు కాబోలు—నరసింహమూర్తిని అదిలించి 'నువ్వేనా రాత్రి కోనేరుదగ్గర మా మనుషులను కొట్టింది' అని గద్దించి అడిగాడు.

"వాళ్ళు మీ మనుషులు అవునో కాదో తెలియదు కాని, కొట్టింది నేను" అన్నాడు నరసింహమూర్తి.

"అంతే. జనం విరుచుకొని నరసింహమూర్తిమీద పడిపోయారు. కర్రలతో కొట్టి ఒళ్ళు హూనం చేశారు. నరసింహమూర్తి స్మృతితప్పి పడిపోయేవరకు కొడుతూనే ఉన్నారు. తరువాత కూడా బాదినారు.

"స్మృతితప్పి పడిపోయేవరకు లేచి నిలబడి ఎదిరించి పోరాడడానికి ప్రయత్నం చేస్తున్నాడు ఆ మహావీరుడు. లాభంలేకపోయింది. ఒక్కడు అయిపోయాడు.

"ఇద్దరు వస్తాదులు మా తాతయ్యను నన్ను పట్టుకొని ఒకమూల నిలబెట్టారు. మా తాతయ్య కేకలను వారు లక్ష్యపెట్టలేదు. ఆ మహాదారుణమైన దృశ్యాన్ని చూడడం మాకు తప్పలేదు. నామట్టుకు నేను భగవంతుని నిందించుకొంటూ కళ్ళుమూసుకొని గోడకి చేరగిలబడి ఉన్నాను.

"పడిపోయి ఉన్న మనిషిని చూచి చచ్చాడని నిశ్చయించారు ఆ పెద్ద మనుషులు. అయినా కొనవూపిరి ఎక్కడైనా ఉన్నదనుకొన్నారు కాబోలు. అతనివంక చూచి 'మేము మళ్ళీ అరగంటలో ఇక్కడికి వస్తాము. వచ్చేసరికి ఊరి పొలిమేర దాటిపోలేదో—చంపేస్తాము. ఖబర్దార్" అని అరిచాడు నాయకుడు అయిన మిడిగ్రుడ్లవాడు. కోనేరుదిశగా వెళ్ళిపోయారు.

"నరసింహమూర్తిని కొట్టుతూ ఉన్నంతసేపూ ఆ జనం వేసిన కేకలుబట్టి మేము అర్థంచేసుకొన్నది ఇది:

క్రిందటి సాయంకాలం కోనేరువద్ద నరసింహమూర్తిగారిచేత దెబ్బలు తిన్నవారిలో లక్ష్మీపతిరాజుగారి మనుష్యులు ఉన్నారట. వారు లక్ష్మీపతిరాజుగారిని రాత్రికి రాత్రి కలుసుకుని సుబ్బరాజుగారు ఎక్కడినుంచో ఒక మహావీరుని తన తరఫున పోరాడడానికి రప్పించారని, అతడు అన్యాయంగా, అక్రమంగా తమను పట్టుకొని కొట్టాడని చెప్పుకొన్నారట. ఆరాతీయగా ఆ మహావీరుడు ఎక్కడ ఉన్నాడో తెలిసింది. ఇంకేమి?

(43-వ పేజీ చూడండి)

---

పాపి: నీకు లెక్కల్లో నూటికి నూరొచ్చాయట. పదకొండు లోంచి పదకొండు తీసివేస్తే ఎంతరా?

గోపి: అంత తెలీదనుకున్నావా? అన్సరు సున్నా!

పాపి: తప్పు. పదకొండు లోంచి పదకొండు తీసి మళ్లీ వెయ్యమన్నాగా. కనక అన్సరు పదకొండే.

—కె. ఎస్. శాస్త్రి

---

# ప్రసూతి సమయంలో బాధ తగ్గించే ఉడుపులు

ప్రసవ సమయంలో స్త్రీలు వాడేందుకు కిందటి సంవత్సరం తయారుచేసిన ఒక పరికరాన్ని బ్రిటిష్ వైద్యశాస్త్ర నిపుణులు చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఉడుపు ఇది — ఒక సంచీ మాదిరిగా ఉంటుంది. పైన ప్రత్యేక రసాయనం పూత ఉంటుంది. కాన్పు నెప్పులు మొదట కనిపించగానే ఆ సంచీని తగిలించుకుంటుంది మహిళ. నిద్ర పోయేప్పుడు వేసుకునే దుస్తుల మాదిరి యిది. సరిపోతుంది. అయితే చంకలలో మాత్రం చాలా బిగువుగా ఉంటుంది. గాలి దూరే సందు ఉండదు. తొడుగు లోపల ఒక లోహపు బోను వంటిది ఉంటుంది. శరీరానికి మిగతా తొడుగు తగలకుండా నిలబెడుతూంటుంది.

కాన్పు నెప్పులు ప్రారంభం కాగానే గర్భకోశం కండరాల పనిని ఇంజెక్షన్లతో ఆపివేస్తే కాన్పు సులభంగా, త్వరగా అవుతుందని పరిశోధనలలో తేలింది. ఇంజెక్షన్ల మాదిరిగానే గర్భకోశం కండరాలను ఈ తొడుగుకూడా అదుపులో పెడుతుంది కాని వాటిపనిని ఆపివేయదు. లోపలి గాలిని బయటకు పంపించేస్తుంది — కొంత శూన్యప్రదేశం వంటిది ఏర్పడుతుంది. మహిళ చేతిలో ఉండే రబ్బరు వాల్వుతో ఈ గాలి తోడే పనిని అదుపులో పెడుతుంది — ఎట్లా పెట్టవలసింది అంతకుముందే నేర్పుతారు. గర్భకోశం కండరాలు ముడుచుకోడంవల్ల కాన్పునొప్పులు ప్రారంభమవుతాయి. రబ్బర్ వాల్వును వెంటనే స్త్రీ మూసేస్తుంది. తొడుగులోపలి గాలి తగ్గుతుంది.

ఆ నొప్పులు తగ్గిన తరువాత రబ్బర్ వాల్వును తెరుస్తుంది. తొడుగు లోపలి గాలి మామూలుగా చేరుతుంది. ఈవిధంగా మళ్ళీ మళ్ళీ జరుగుతుంది. అయితే మరి యీ తొడుగు వాడకంవల్ల ప్రయోజనమేమిటంటే — గర్భకోశ కండరాలు ముడుచుకోడం తగ్గుతుంది. నొప్పులు అంత ఎక్కువగా రావు మామూలుగా వచ్చే నొప్పులలో పదో వంతు నొప్పులే వస్తాయ్ - బాధ అంత ఎక్కువగా ఉండదు.

పిండం బయటికి రావడానికి అనుకూలమైన గోళం ఆకారంగా జననేంద్రియం మారడానికి కాన్పు సమయంలో యత్నిస్తుంది — కాని స్త్రీ జననేంద్రియం మామూలుగా కోడిగుడ్డు ఆకారంలో ఉంటుంది - గర్భకోశం కండరాలు వరుసగా ఒత్తిడిచేస్తూండడం దీనికి కారణం. కనుక ఈ గోళాకారంగా మారడానికి అనవసరమేర్పడి బాధ కలుగుతుంది. కనుక శరీరంమీద గాలి ఒత్తిడిని తగ్గించితే జననేంద్రియం మారాలనుకొంటున్న రూపంలోకి మారే అవకాశం ఉంటుందన్నది ఈ తొడుగు పనిచేయడంలో సూత్రం. హృదయకోశంమీద గాలి ఒత్తిడి ఎక్కువవుతుంది. గర్భకోశం ఆక్రమించుకుపోతుంది! జననేంద్రియం గోళాకారంగా మారుతుంది.

దీనిని వాడితే పుట్టే శిశువుకు హాని అని చెప్పదగిన నిదర్శనలు ఇంతవరకూ కనిపించలేదు. పైగా కాన్పు తొందరగా అవుతుంది. బాధ తక్కువ. తల్లికీ, బిడ్డకూ శ్రమ తక్కువ. కనుక పుట్టే బిడ్డ సుఖంగా ఉండే అవకాశాలే ఎక్కువ ★

# పరిష్కారం

(23-వ పేజీ తరువాయి)

లక్ష్మీపతిరాజుగారు తనబలంతంతా సేకరించి మాఇంటికి పంపారు. సైనికులు చేరుకోవడానికి ఆలస్యం అయిందిగాని లేకపోతే ఆరాత్రే నరసింహమూర్తికి అపాయం జరిగి ఉండేదట.

"ఆ నికృష్టులు మమ్మల్ని విడుదలచేయగానే నరసింహమూర్తిని ఎత్తుకొని నల్ల అరుగుమీద పడుకోబెట్టాము. ఒళ్ళంతా హూనం అయివున్నది. అదృష్టవశాత్తు నాడి కొట్టుకుంటున్నది. అతనిని పొలిమేర దాటించడం ఎలాగా అని మథనపడడం ప్రారంభించాము తాతయ్య, నేను. లక్ష్మణుడు ఒక మూలచేరి వణుకుతూ ఉన్నాడు. అమ్మమ్మ ఇన్ని నీళ్ళు తెచ్చి నరసింహమూర్తి నోటిలో పోసింది.

"పదినిమిషాలకు అలా కళ్ళు తెరిచాడు నరసింహమూర్తి. మరో అయిదునిమిషాలలో లేచి కూర్చున్నాడు. ఒళ్ళంతా తడిమి చూచుకొన్నాడు. ఎముకలు విరగలేదని నిర్ధారణ చేసుకొన్నాడు. మరికొంత సేపు [illegible]. సేదదీరాడు. మరో పదినిమిషాలలో లేచి నిలబడ్డాడు. మా తాతయ్య, అమ్మమ్మ చెప్పినమాటలు ఏమీ వినిపించుకోలేదు. "కేవలం ఒక్క ఉపకారం చేయండి. బాణాకర్ర ఒకటి ఇప్పించండి" అని మా తాతయ్యను కోరాడు. ఈ అవమానం ముడిచి పెట్టుకొంటే కాని కాలు కదపనన్నాడు.

"నా బాణాకర్ర — ఒక్క ఓటి కర్ర — తెచ్చి ఇచ్చాను.

"అంతలో లక్ష్మీపతిరాజుగారి మనుష్యులు అక్కడికి తిరిగివచ్చారు. నరసింహమూర్తి ఇంకా అక్కడే ఉండడం, చేతిలో బాణాకర్ర ఉండడం చూచి ఉగ్రులైపోయారు.

"ఈసారి నరసింహమూర్తి వారికి జవాబులు చెప్పలేదు. బాణాకర్ర తిప్పుతూ అరుగుమీదనుంచి ఆ గుంపులోనికి హనుమంతునిలా దుమికినాడు. ఒక్క ఊపులో మనుష్యులను చెదరగొట్టుచుటూ దారి చేసుకొన్నాడు. అతను పన్నిన వ్యూహం అలాంటిది. చుట్టూ ఆరుగురికన్న ఎక్కువ ఏకకాలంలో అందుబాటులో ఉండలేరు. చిత్రవిచిత్రమైన విన్యాసాలు లాఘవం ప్రదర్శించాడు. దెబ్బ మీదపడకుండా ఆత్మరక్షణ చేసుకొంటూ దెబ్బ దెబ్బకు ఒక్కొక్కళ్ళ బుర్రలు బద్దలుకొట్టి వీరవిహారం చేశాడు. అరగంట కాకుండా యుద్ధం ముగిసిపోయింది. ఇరవై మందిఅయినా తలలు బద్దలై నేల కూలినారు. తతిమ్మావారు వెనుకకు తిరిగి చూడకుండా పారిపోయారు.

"నరసింహమూర్తి విజయం సాధించాడు.

"మా తాతయ్య కానుకగా సమర్పించిన (నా) బాణాకర్ర చంకనపెట్టుకుని వెళ్ళొస్తానంటూ మరో పదినిమిషాలకు అలా ఆ గ్రామం పొలిమేరదాటి వెళ్ళిపోయాడు.

"చిత్రమైన పరిణామం ఏమంటే మా తాతగారి గ్రామంలో చేపల వేట తగాయిదా ఆ పేచీతో పరిష్కారమైపోయింది.

"ఒక్క దెబ్బఅయినా తినకుండా సుబ్బరాజుగారిపక్షం గెలిచింది. లక్ష్మీపతిరాజుగారిపార్టీ చీలిపోయింది. గ్రామంమీద ఆధిపత్యం సుబ్బరాజుగారికే లభించినది.

"తాతగారి గ్రామంలో మళ్ళీ మామూలు వాతావరణం నెలకొన్నది.

"ఇంతకూ చెప్పవచ్చేదేమంటే నరసింహమూర్తి నిజంగా ధైర్యంఉన్న మనిషి కాదు. అవమానానికి భయపడిన పిరికివాడు. వేరొకవిధంగా చెప్పాలంటే పదమూడుకూ అయినా అయివుండాలంటూ ముగించాడు మా నరసింహం.

మేము కాదనికాని అవుననికాని చెప్పలేకపోయాము. ★